పాట్నాలో జరిగే బికేఎంయు

- జాతీయ మహాసభలను జయప్రదం చేయండి - జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు పిలుపు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీకేఎంయు నాయకులు

(ప్రభన్యూస్ ప్రతినిధి,వరంగల్): భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ 15వ మహాసభలు నవంబర్ 2 నుండి 5 వరకు బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జరుగనున్నాయని మహాసభల జయ ప్రధానికి కృషి చేయాలని బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట్రాములు ప్రసంగిస్తూ దేశ నలుమూలల నుండి భూమికోసం భుక్తి కోసం సామాజిక న్యాయం కోసం జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన కాకలు తీరిన వ్యవసాయ కార్మికోద్యమ నేతలు మహాసభలలో పాల్గొంటారని మహాసభ నవంబర్ రెండవ తేదీన లక్షలాది మందితో జరిగే బహిరంగ సభతో ప్రారంభమవుతుందన్నారు . గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తీవ్రమైన సంక్షోభానికి నెట్టివేసి రైతాంగానికి ,వ్యవసాయ కార్మిక వర్గానికి తీరనిద్రోహంచేస్తున్నదన్నారు .ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కోట్లాదిమంది వ్యవసాయ కార్మికుల నోట్లోమట్టికొడుతున్నదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణతో పాటు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని సాధించేందుకు పోరాట కార్యక్రమాలనుమహాసభలోరూపొందించడం జరుగుతుందన్నారు. మహాసభల ప్రాధాన్యత గురించి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు మోతె లింగారెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెలఎల్లేష్ ,జిల్లాప్రధానకార్యదర్శికర్రెలక్ష్మణ్ ,అధ్యక్షులు మంచాల తిరుపతి నాయకులు మునిగాల బిక్షపతి,బి.రాజమణి,మహేందర్,బొట్టుబిక్షపతి ,గోక రాజయ్య, కోహెడ కుమార్ తదితరులుపాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో దొంగల బీభత్సం

స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసిపి డేవిడ్ రాజ్

ఎల్కతుర్తి అక్టోబర్ 8 (ప్రభ న్యూస్) మండల కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున దొంగలు హల్చల్ చేశారు. బస్టాండ్కు కూత వేటు దూరంలో ఐదు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. 20 తులాల బంగారం 5 తులాల వెండి, నగదును, దొంగిలించి అడ్డు వచ్చిన ఇంటి యజమానులపై అమానుషంగా దాడి చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఏసిపి డేవిడ్ రాజ్, సీఐ ప్రవీణ్, ఎస్ఐ రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం ద్వారా సాక్షాదారాలు సేకరిస్తున్నారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురై బిక్కు బిక్కుమంటూ ఏ క్షణాన ఏమి జరుగుతుందో అని జీవనం సాగిస్తున్నారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ప్రజలు భయపడవద్దని సూచించారు.

డ్యూటీలోనే గుండెపోటుతో మృతి

- రికార్డు అసిస్టెంట్ మృతిపై సంతాపం - సానుభూతి ప్రకటించిన సీపీ రంగనాథ్

వరంగల్ క్రైమ్ అక్టోబర్ 8 (ప్రభ న్యూస్) వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కోమాకుల సతీష్శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతి చెందిన సతీష్ ఎప్పటిలాగే శనివారం రోజు సాయంత్రం వేళ పోలీస్ కార్యాలయంలో విధులను ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. వెంటనేసహాచర ఉద్యోగులు సతీష్ ను హుటాహుటిన ప్రైవేట్ హాస్పటల్ కు తరలించే క్రమంలోనే మార్గమధ్యలోనే సతీష్ తుది శ్వాస విడిచాడు. సతీష్ ఆకస్మికంగా మృతి చెందడంతో పరిపాలన విభాగానికి చెందిన అధికారులు, సిబ్బందితో పాటు వరంగల్ పోలీస్ అధికారులు, సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ సంఘటనతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి రంగనాథ్ మరణించిన సతీష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పరిపాలన విభాగం అదనపు డీసీపీ రాగ్యానాయక్ తో పాటు పరిపాలన సిబ్బందితో పాటు పోలీస్ అధికారులు సిబ్బంది, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ఆదివారం ఉదయం హనుమకొండలోని గోకుల్ నగర్ లోగల సతీష్ నివాసంకు వెళ్ళి అతని భౌతికాయంపై పుష్పాగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం అంత్రక్రియల కోసం ప్రభుత్వం మంజురు చేసిన 20 వేల రూపాయలను అదనపు డీసీపీ చేతుల మీదుగా సతీష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. మరణించిన సతీష్కు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

శివనగర్ రామాలయంలో చోరీ

కరిమాబాద్ అక్టోబర్ 8 (ప్రభ న్యూస్) నగరంలోని శివనగర్ రామాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు శివాలయంలోని హుండీలు పగలగొట్టి హుండీలోని సొమ్మును ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. శివాలయం టెంపుల్ కాంప్లెక్స్ లోని రెండు హుండీలు చోరీ జరిగిందని ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు వడ్నాల మల్లయ్య కార్యదర్శి కోశాధికారి చింతం యాదగిరి వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగి ఉండవచ్చని వారు వెల్లడించారు. దొంగలు మహా తెలివిగా సిసి టివి కెమెరాలకు బబ్ల్యూ గమ్ పెట్టి ప్లాన్ ప్రకారం చోరీ చేశారు. సిసి పుటేజిలను మిల్స్ కాలనీ పోలీసులు ట్రస్టు కార్యవర్గ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు.గత 6 మాసాలుగా హుండీలో సొమ్ము లెక్కించకుండా అలాగే ఉంచామని హుండీలోని సొమ్ము వెలికి తీసి లెక్కించలేదని వారు వెల్లడించారు. సుమారు 70 వేల నుండిలక్ష వరకు నగదు,కానుకలు ఉంటాయని ప్రాథమిక అంచనా వేసినట్లు వెల్లడించారు.తెల్సినవాడే చోరీకి పాల్పడ్డట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏ సిసి టివి కెమెరాలో దొంగ చిక్కలేదని వెల్లడించారు. వెంటనే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించామని రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారని వెల్లడించారు. రామాలయాన్ని 34 డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమార స్వామి సందర్శించి ఆలయ ట్రస్ట్ సభ్యులను వివరాలను అడిగి తెలుసుకున్నారు . దీనిపై మీల్స్కాలనీ సీఐని వివరణ కోరగా చోరీ జరిగిన సంఘటన వాస్తవమేనని ఇప్పటివరకు ట్రస్ట్ కార్యవర్గం ఎలాంటి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయలేదని ఆయన వెల్లడించారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి యూత్ అధ్యక్షునిగా సాయితేజ

భీమదేవరపల్లి అక్టోబర్ 8 (ప్రభన్యూస్): ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి హన్మకొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా అయిత సాయితేజ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పొద్దుకూరి కిరణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి యువజన విభాగం అధ్యక్షులుగా హన్మకొండ జిల్లా మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన చెందిన అయిత సాయి తేజ కి నియామక పత్రాన్ని అందచేసిన రాష్ట్ర అధ్యక్షులు బొద్దుకురి కిరణ్ కుమార్ అందజేశారు .ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ నా పదవి కోసం సహకరించిన రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్త కి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిదురాల అభిషేక్కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశాడు.ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అదే రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ కుమార్ సహాయ సహకారాలతో ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు .

BAJAJ FINSERV

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 3వ అంతస్తు, పంచశీల్ టెక్ పార్కు, విమాన్‌నగర్, పూణే - 411014 మహారాష్ట్ర
శాఖా కార్యాలయం: 1వ అంతస్తు, గుమిడెల్లి కమర్షియల్ కాంప్లెక్స్, బేగంపేట, సికింద్రాబాద్, హైదరాబాద్ -500016
అధీకృత అధికారి వివరాలు: పేరు: అరవింద్ ఎం, ఇ-మెయిల్ ఐడి: Aravind.M@bajajfinserv.in మొబైల్ నెం. 9703202320/8669189048

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ('యాక్ట్') క్రింద యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత / సహ రుణగ్రహీతలు దిగువ వివరించిన స్థిరాస్తిని బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ('బిఎఫ్ఎల్') కు తనఖా ఉంచారు మరియు SARFAESI ACT 2002 మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి అధీకృత అధికారిచే సదరు స్థిరాస్తి ('హామీగల ఆస్తి / ఆస్తి') స్వాధీనం చేసుకోబడినది. హామీగల ఆస్తిని దిగువ వివరించిన విధంగా బిఎఫ్ఎల్‌కు చెల్లించవలసిన రుణ బాకీలు, వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలగునవి రాబట్టుట కొరకు బిడ్డింగ్ ద్వారా బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగును. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (ఇక మీదట రూల్స్‌గా వ్యవహరించబడును) యొక్క రూల్ నెం. 8 & 9 క్రింద మరియు దిగువ పేర్కొనబడిన నియమ నిబంధనలపై **"అక్కడ ఏది ఉంటే అది", "ఉన్నది ఉన్నట్లుగానే"** మరియు **"ఎటువంటి రుణ బాధ్యత లేకుండా"** పద్ధతిన 27.10.2023న హామీగల ఆస్తి యొక్క అమ్మకం మరియు బిడ్డింగ్ ఉంటుంది.

రుణగ్రహీత/లు & గ్యారంటారు/లు పేరు & చిరునామా	1. ఇ-వేలం తేదీ & సమయం 2. ఇఎండి సమర్పించుటకు చివరి తేది 3. ఆస్తి తనిఖీ తేదీ & సమయం	1. రిజర్వు ధర 2. ఆస్తి యొక్క ఇఎండి 3. బిడ్ పెంపుదల
1.ఎం.రాజేశ్వర చారి (రుణగ్రహీత) 2. మావునూర్ కృష్ణవేణి (సహ రుణగ్రహీత) 3. ఎంఆర్.కూల్ దీని యజమాని / అధీకృత సంతకందారు ద్వారా ప్రాతినిధ్యం వహించబడినది (సహరుణగ్రహీత) ఇరువురి చిరునామా: ఫ్లాట్ నెం.403 హెచ్ఎంఆర్ డిలైట్, శిల్పానగర్, నాగారం, హైదరాబాద్-500083. **చెల్లించవలసిన మొత్తం బకాయి: రూ.41,96,381/- (నలభై ఒక లక్షల తొంభై ఆరు వేల మూడు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) తోపాటు 04.10.2023 నుండి వర్తించు విధంగా తదుపరి వడ్డీ మరియు అయ్యే ఛార్జీలు.**	1) ఇ-వేలం తేదీ: 27/10/2023 న ఉ.11.00 గం.ల నుండి మ.12.00 మధ్య 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో 2) కెవైసి తో ఇఎండి సమర్పించుటకు చివరి తేదీ: 26.10.2023న సా.5.00 గం.ల వరకు (ఐఎస్‌టి) 3) తనిఖీ తేదీ: 09.10.2023 నుండి 25.10.2023 వరకు ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల మధ్య (ఐఎస్‌టి)	రిజర్వు ధర రూ.31,50,000/- (ముప్పై ఒక లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.3,15,000/- (మూడు లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే) రిజర్వు ధర యొక్క 10%. బిడ్ పెంపుదల -రూ.25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) & అట్టి గుణిజాలలో

స్థిరాస్తి వివరణ : సింగారం, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర, వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, విస్తరించిన గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ సిటీ పరిధిలో ఉన్న మున్సిపల్ డోర్ నెం.41-4-122/15/ఎ కలిగి ఇంతకుముందు వర్ధన్నపేట మండలం, ప్రస్తుతం ఐనవోలు మండలం, సింగారం రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నెం.లు 109/బి, 110/డి లో ప్లాట్ నెం.15లో విస్తీర్ణం 193.33చ.గ.లు లేదా 161.64చ.మీ.ల విస్తీర్ణానికి ఖాళీ స్థల భూమితో నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి పైకప్పు ఇల్లు పూర్తిగా సరిహద్దులు : తూర్పు: 30'- 00" వెడల్పు రోడ్డు, పడమర: సిరి గృహఫర్మ్ యొక్క భూమి, (అమ్మకందారు భూమి) ఎండి నజీర్, ఉత్తరం: ప్లాట్ నెం.16, దక్షిణం: ప్లాట్ నెం.14.

బహిరంగ వేలం యొక్క నియమ నిబంధనలు దిగువ విధముగా ఉన్నవి

1. బహిరంగ వేలము **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే"** మరియు **"ఎలాంటి రుణ భారాలు లేకుండా పద్ధతిన"** నిర్వహించబడును మరియు **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసినప్పటికీ లేదా తెలవనప్పటికీ అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ రుణభారాలతో విక్రయించడం జరుగును.
2 హామీగల ఆస్తి రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు.
3. ఇ-వేలం పోర్టల్ ద్వారా వేలం అమ్మకం ఆన్‌లైన్‌లో ఉంటుంది.
4. పోర్టల్ https://bankauctions.in ద్వారా **27/10/2023న ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.వరకు** ప్రతి 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో ఇ-వేలం ఉంటుంది.
5. అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఆస్తులపై ఎలాంటి తనఖా రుణభారములు లేవు, అయితే వారి బిడ్ సమర్పించుటకు ముందు ఆసక్తిగల బిడ్డర్లు ఏవేని క్లెయింలు, ఛార్జీలు, బాకీలు, తనఖా రుణభారములు గురించి తమ స్వంత విచారణలను చేపట్టుట మరియు ఆస్తి యొక్క టైటిల్, విస్తీర్ణం / కొలతల గురించి సంతృప్తిచెందుట తప్పనిసరి. బిడ్ సమర్పించు తేదీ నుండి తదుపరి అన్ని రికోర్సెస్ కొరకు పాల్గొనుచున్న బిడ్డరు ఆస్తిలో ఏదేని తేడా కొరకు పూర్తిగా బాధ్యత వహిస్తారు.
6. బిడ్ సమర్పించిన తరువాత అమ్మకం కొరకు ఉంచిన ఆస్తి, ఆస్తిపై ఛార్జీలు/తనఖా రుణభారాలు లేదా ఏవేని ఇతర విషయం మొదలగువాటికి సంబంధించి ఎలాంటి క్లెయింను అంగీకరించడం జరుగదు.
7. అమ్మకం క్రింద ఉన్న ఆస్తికి సంబంధించి ఏదేని ఛార్జి, లీన్, తనఖా రుణభారాలు, ఆస్తి పన్ను బాకీలు, విద్యుత్ బాకీలు మొదలగునవి లేదా ప్రభుత్వ, స్థానిక అథారిటీ లేదా ఎవరికేని ఉన్న ఏవేని ఇతర బాకీల కొరకు అధీకృత అధికారి / బిఎఫ్ఎల్ బాధ్యత వహించరు.
8. బజాజ్ లిమిటెడ్ యొక్క ఏదేని ఆఫరు, కమిట్‌మెంట్ లేదా ఏదేని ప్రాతినిధ్యమును బహిరంగ వేలం ప్రకటన / అడ్వర్టైజ్‌మెంట్ ఏర్పాటు చేయదు మరియు ఏర్పాటు చేసినట్లుగా భావించబడదు. ఎవరేని థర్డ్‌పార్టీ క్లెయింలు / హక్కులు / బాకీల కొరకు అధీకృత అధికారి / బిఎఫ్ఎల్ వారు బాధ్యత వహించరు.
9. SARFAESI ACT 2002 మరియు అందులోని రూల్స్ క్రింద పేర్కొనబడిన రూల్స్ / షరతులకు లోబడి అమ్మకం ఉంటుంది.
10. బిడ్ సమర్పించుటకు ముందు హామీగల ఆస్తి మరియు స్పెసిఫికేషన్ గురించి తమంతట తాము సంతృప్తి చెందుట మరియు (ఎ) టైటిల్ మరియు లింక్ డాక్యుమెంట్లు మరియు (బి) ఆస్తి తనిఖీ చేయుట బిడ్డర్ల బాధ్యతగా ఉంటుంది. తనిఖీ కొరకు ఆవరణలలోకి ప్రవేశించుటకు ముందు, వారి సంతకం క్రింద ఆస్తి నుండి వారు ప్రవేశించు మరియు బయటకు వెళ్ళు ధృవీకరణ రిజిస్టరులో వారి గుర్తింపు, చిరునామా మరియు సంప్రదించిన వివరాలను అందించుట ఆసక్తిగల కొనుగోలుదారుకు తప్పనిసరి బాధ్యతగా ఉంటుంది.
11. ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ పోర్టల్ https://bankauctions.in ద్వారా ఇఎండి జమ చేసిన రుజువుతోపాటు వారి బిడ్ సమర్పించవలెను. (లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ద్వారా https://bankauctions.in తో వారి పేరు నమోదు చేసుకొనుట ద్వారా ఉచితంగా యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవచ్చును. ఇఎండిని 26-10-2023న సా.5.00 గం.ల (తేదీ & సమయం) లోపు, దిగువ ఖాతా - **"బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్" ఖాతా నెం. 57500000037302 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్ - హెచ్‌డిఎఫ్‌సి0000007 లో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలెను. ఇఎండి మొత్తంగా చెక్కులు / డిమాండ్ డ్రాఫ్ట్ అంగీకరించబడవని దయచేసి గమనించగలరు. వెబ్‌పోర్టల్‌లో బిడ్డరుచే నమోదు (ఒకసారి) అయిన తరువాత, ఆసక్తిగల బిడ్డరు / కొనుగోలుదారు బిడ్ డాక్యుమెంట్లు అనగా i) ఎన్ఇఎఫ్‌టి / ఆర్‌టిజిఎస్ చలాన్ యొక్క కాపీ ii) పాన్ కార్డ్ కాపీ iii)** గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) సమర్పించు చివరి తేదీ & సమయంలోపు వెబ్‌పోర్టల్‌లో దిగువ డాక్యుమెంట్ల యొక్క అప్‌లోడెడ్ యొక్క కాపీలను పొందవలసి ఉంటుంది; ఇవి లేకుంటే బిడ్ తిరస్కరించడానికి ఆస్కారం కలదు. అనుబంధం-II & III యొక్క అప్‌లోడింగ్ స్కానర్ కాపీ (వెబ్ పోర్టల్: https://bankauctions.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవలెను. తదుపరి తగు విధంగా నింపి & సంతకం చేయుట కూడా అవసరం ఉంటుంది. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుట, అప్‌లోడింగ్ డేటా, బిడ్ సమర్పించుట, ఇ-బిడ్డింగ్ ప్రక్రియ మొదలగువాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు మెస్సర్స్ **4 క్లోజర్, బ్లాక్ నెం. 605ఎ, 6వ అంతస్తు, మైత్రీవనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038** prakash@bankauctions.in సంప్రదించండి మరియు **ఆస్తికి సంబంధించిన ఏవేని సందేహాలకు వారి పేరుకు ఎదురుగా పేర్కొన్న టెలిఫోన్ నెం.లపై** సంబంధిత శాఖలు / అధీకృత అధికారిని సంప్రదించవచ్చును లేదా **జయ ప్రకాశ్ ఫోన్ 8142000064/66లో** సంప్రదించండి. ఇతర డాక్యుమెంట్లతోపాటు బిడ్లను **"కొనుగోలు కొరకు ఆఫరు- 1.ఎం.రాజేశ్వర చారి, 2. మావునూర్ కృష్ణవేణి, 3.ఎంఆర్.కూల్ దీని యజమాని / అధీకృత సంతకందారు ద్వారా ప్రాతినిధ్యం వహించబడినది (సహరుణగ్రహీత) ఎల్ఎఎన్: 4000హెచ్ఎల్37208648** అని పేర్కొంటూ సీలు వేసిన కవరులో అధీకృత అధికారికి, బిడ్లు సమర్పించు చివరి తేదీలోపు అధీకృత అధికారికి చేరు విధంగా సమర్పించవలసి ఉంటుంది.
12. ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ సమయంలో, బిడ్డరు 'బిడ్ పెంపుదల మొత్తం (పైన పేర్కొనబడిన) లేదా ఇట్టి గుణిజాలలో వారి బిడ్ మొత్తాన్ని పెంచవచ్చును మరియు ఒకవేళ ఇ-వేలం ముగింపు సమయం యొక్క చివరి 5 నిమిషాలలో బిడ్ చేసినట్లయితే, ముగింపు సమయం ఆటోమెటిక్‌గా 5 నిమిషాలు పొడిగించబడుతుంది (ఇ-వేలం ప్రక్రియ యొక్క ముగింపు వరకు ప్రతిసారి), లేనట్లయితే, ఇది ఆటోమెటిక్‌గా ముగుస్తుంది. ఇ-వేలం ప్రక్రియ ముగింపు సమయానికి ముగింపుపై అత్యధిక బిడ్ మొత్తం (రిజర్వు ధర కంటే తగ్గకుండా) సమర్పించిన బిడ్డరును, అవసరమైన వెరిఫికేషన్ తరువాత, అధీకృత అధికారి / హామీగల రుణదాతచే సఫలీకృత బిడ్డరుగా ప్రకటించడం జరుగుతుంది.
13. చెల్లుబాటయ్యే యూజర్ ఐడి/పాస్‌వర్డ్ కలిగిన మరియు ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ఇఎండి చెల్లింపు ధృవీకరించబడిన కొనుగోలుదారులు మాత్రమే ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుటకు అర్హులుగా ఉంటారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ (ఒకసారి) వెళ్ళుట ద్వారా మరియు తమ స్వంత యూజర్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించిన తరువాత, ఆసక్తిగల బిడ్డరు ప్రతి ఆస్తిపై [ఇఎండి (రిజర్వు ధర యొక్క 10 శాతానికి తగ్గకుండా) మరియు అవసరమైన డాక్యుమెంట్లు (పాయింట్ నెం.5 లో పేర్కొనబడిన)] పేర్కొనబడిన వారి బిడ్ డాక్యుమెంట్లను **26/10/2023న సా.5.00 గం.ల లోపు** సమర్పించవలెను, అధీకృత అధికారి యొక్క తగు వెరిఫికేషన్ (దస్తావేజుల యొక్క) మరియు / లేదా ఆమోదమునకు లోబడి, ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కొరకు అర్హులుగా ఉంటారు.
14. సఫలీకృత బిడ్డరు అధీకృత అధికారిచే సఫలీకృత బిడ్డరుగా ప్రకటించిన మరియు ఆఫరు అంగీకరించిన వెంటనే కొనుగోలు మొత్తం యొక్క 25% (అదివరకే చెల్లించిన ఇఎండి సర్దుబాటు చేసిన తరువాత) ను జమచేయాలి, లేనట్లయితే చెల్లించిన ఇఎండి స్వాధీనం చేసుకోబడును మరియు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి బిడ్డరుచే క్లెయిం చేయుటకు వీలు ఉండదు.
15. ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ సమయంలో, బిడ్డరు 'బిడ్ పెంపుదల మొత్తం (పైన పేర్కొనబడిన) లేదా ఇట్టి గుణిజాలలో వారి బిడ్ మొత్తాన్ని పెంచవచ్చును మరియు ఒకవేళ ఇ-వేలం ముగింపు సమయం యొక్క చివరి 5 నిమిషాలలో బిడ్ చేసినట్లయితే, ముగింపు సమయం ఆటోమెటిక్‌గా 5 నిమిషాలు పొడిగించబడుతుంది (ఇ-వేలం ప్రక్రియ యొక్క ముగింపు వరకు ప్రతిసారి), లేనట్లయితే, ఇది ఆటోమెటిక్‌గా ముగుస్తుంది. ఇ-వేలం ప్రక్రియ ముగింపు సమయానికి ముగింపుపై అత్యధిక బిడ్ మొత్తం (రిజర్వు ధర కంటే తగ్గకుండా) సమర్పించిన బిడ్డరును, అవసరమైన వెరిఫికేషన్ తరువాత, అధీకృత అధికారి / హామీగల రుణదాతచే సఫలీకృత బిడ్డరుగా ప్రకటించడం జరుగుతుంది.
16. కొనుగోలు మొత్తం యొక్క మిగతా 75 శాతాన్ని సఫలీకృత బిడ్డరు 15 రోజులలోపు జమచేయవలెను, విఫలమైతే బిడ్డరుచే అదివరకే జమ చేయబడిన మొత్తాలు తదుపరి ఎలాంటి నోటీసు లేకుండా స్వతహాగా జప్తు చేయబడతాయి మరియు రిఫండ్స్ కొరకు ఎలాంటి అభ్యర్థనలు పరిశీలించబడవు. తదుపరి, ఆస్తి తిరిగి వేలం కొరకు ఉంచబడును మరియు విఫలమైన బిడ్డరు ఆస్తి / మొత్తంకు సంబంధించి ఎలాంటి క్లెయిం / హక్కు కలిగి ఉండదు మరియు ఏదేని తిరిగి వేలంలో పాల్గొనుటకు అర్హత ఉండదు.
17. హామీగల ఆస్తి అమ్మకానికి సంబంధించి బిడ్డర్లు / సఫలీకృత బిడ్డరుచే జమచేయబడిన ఏదేని మొత్తం లేదా ఇఎండికి ఎలాంటి వడ్డీ ఉండదు.
18. కొనుగోలుదారు / సఫలీకృత బిడ్డరు దిగువ వాటిని భరించాలి (ఎ) వర్తించు స్టాంప్ డ్యూటీ / రిజిస్ట్రేషను / ట్రాన్స్‌ఫర్ ఛార్జీలు (బి) అన్ని చట్టబద్ధమైన, చట్టబద్ధం కాని, కన్జర్వెన్సీ, విద్యుత్, సీవేజ్ ఛార్జీలు, ఏవేని బాకీలు, సెస్, ఫీజులు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు ఎవరేని వ్యక్తి, అసోసియేషన్ లేదా అథారిటీకి చెల్లించవలసినవి సఫలీకృత బిడ్డరు మాత్రమే భరించాలి.
19. సఫలీకృత బిడ్డరు పేర మాత్రమే పేర్కొనబడిన నమూనాలో అమ్మకం సర్టిఫికేట్ జారీ చేయడం జరుగుతుంది.
20. సఫలీకృత బిడ్డరు అమలులో ఉన్న స్టాంప్ మరియు రిజిస్ట్రేషన్ చట్టం నిబంధనల ప్రకారం అమ్మకం సర్టిఫికేట్ యొక్క అతడు / ఆమె / వారి వ్యయంతో, రిజిస్ట్రేషన్ మొదలగు వాటి కొరకు ఏర్పాట్లు చేసుకోవాలి. సఫలీకృత బిడ్డరు వర్తించు విధంగా బదలాయింపు, రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ,పన్నులు, ఫీజులు మొదలగు వాటి కొరకు ఛార్జీలను భరించాలి.
21. ఏవేని తనఖా రుణభారములకు లోబడి ఆస్తి అమ్మకము ఉన్న సందర్భములో, సఫలీకృత బిడ్డరు / కొనుగోలుదారు ఏవేని వడ్డీ, ఖర్చులు, మొదలగునవి సహా తనఖా రుణభారములు విడిపించుకొనుటకు అవసరమైన సొమ్మును అధీకృత అధికారికి జమ చేయవలెను.
22. ఒకవేళ బహిరంగ వేలం ఆపబడితే, నిలుపబడితే, వాయిదా వేయబడితే లేదా రీ షెడ్యూలు అయితే లేదా రద్దు అయితే, బిఎఫ్ఎల్ శాఖ యొక్క నోటీసు బోర్డుపై బహిరంగ ప్రకటన ఉంచబడుతుంది మరియు ఎవరేని బిడ్డర్లు లేదా ఇతరత్రా ఇందుకు సంబంధించి వ్యక్తిగతంగా / ప్రతి ఒక్కరికి తెలుపడం జరుగదు. ఒకవేళ ఏదేని కారణంచేత ఇఎండి జమ & ఇ-వేలం తేదీలు సెలవుదినంగా ప్రకటించబడితే మరునటి పనిదినమునకు ఆటోమెటిక్‌గా పొడిగించబడును.
23. ఇ-వేలంలో పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందు బిడ్డర్లు మెస్సర్స్ 4 క్లోజర్ యొక్క వెబ్‌సైట్, https://bankauctions.in మరియు https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/m-rajeswarachary-auction-website-noticepdf?scl=1&fmt=pdf పై లభించు వివరణాత్మక నియమ నిబంధనలను చూడవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నారు.
24. సఫలీకృతం కాని బిడ్డర్ల యొక్క ఇఎండిని వేలం ప్రొసీడింగ్స్ ముగింపు తరువాత వాపసు చేయడం జరుగుతుంది.
25. **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** గాని లేదా సర్వీస్ ప్రొవైడర్ గాని ఏదేని లోకపోవుట / విఫలమగుట (ఇంటర్నెట్ ఫెయిల్యూర్/విద్యుత్ పోవుట మొదలగునవి) కొరకు బాధ్యత వహించనందున బిడ్డరు యొక్క స్వంత ఆసక్తి మేరకు చివరి నిమిషాలలో బిడ్డింగ్‌ను చేయకూడదు. అట్టి ప్రతికూల పరిస్థితులను తొలగించుకొనుటకు, విద్యుత్ సరఫరా బ్యాకప్ మొదలగు వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు / ప్రత్యామ్నాయాలు చేసుకోవలసిందిగా బిడ్డర్లను కోరడం జరుగుచున్నది, దీనివలన విజయవంతంగా వేలంలో పాల్గొనుటకు వీలుగా మరియు అట్టి పరిస్థితిని వారు తట్టుకొనుటకు వీలుగా ఉంటుంది.
26. అత్యధిక ఆఫరు / బిడ్ అంగీకరించుటకు అధీకృత అధికారి కట్టుబడి ఉండదు మరియు ఎలాంటి కారణం చూపకుండా ఏదేని లేదా అన్ని ఆఫరు(లు) అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా బహిరంగ వేలం ముందుకు జరుపుటకు / వాయిదా వేయుటకు / రద్దు చేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కు కలదు.

తేది: 09-10-2023, ప్రదేశం: హైదరాబాద్ | సం/- (అరవింద్ ఎం) అధీకృత అధికారి బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్